


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 11 నవంబర్ 2025


# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి



-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని

## ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను

# సందర్శించిన టౌన్ ఏసీపీ




2లో

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

# లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు...

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

-పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్






**ఖమ్మం (సూర్య బ్యూరో):** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు .మంత్రి వర్యులు సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామకృష్ణరావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్

2లో

# ఆయిల్ పామ్ లాభసాటి పంట....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ఆయిల్ పామ్ పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




2లో

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు...

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మొదటిపేజీ తరువాయి

కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రారంభం కావాలసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పెమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా యంత్రాగం పని చేయాలని ఆదేశించారు. 1.3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు గసంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ లాభసాటి పంట.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు. దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కవి,రచయిత అందె శ్రీ మృతికి నివాళులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి చిరస్థాయి గా నిలిచి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సంతాప సభ ను నిర్వహించారు.ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,మోహినుద్దీన్, సూరిబాబు, క్రాంతి, వెంకటేశ్వర్లు,ప్రసాద్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన టౌన్ ఏసీపీ

మొదటిపేజీ తరువాయి

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.%జజుచీూ% అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

**జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి**

మొదటిపేజీ తరువాయి

కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవం ప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచం ్యకు కలెక్టర్ ఆదేశించారు.నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మం ోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## కలం స్నేహాన్ని వొదిలిన కవి అందెశ్రీ :- టి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షు జగదీష్

**వైరా సూర్య ఆర్సి :-**




అందెశ్రీ బాల్యం గాఢాంధకార చీకటిలోంచి పుట్టిన వెలుగు ఆయన జీవితం సమస్యల పోరాటమని తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ అన్నారు. అందేశ్రీ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని జగదీష్ ఆవేదన చెందారు. అందెశ్రీ గొప్పతనాన్ని వివరిస్తూ సంతాపాన్ని తెలియజేశారు. అందెశ్రీ బాల్యం కష్టాలతో కొనసాగింది. తనని చదివించే స్తోమత ఆ రోజుల్లో లేదు. ఒక దళిత మాదిగ కులంలో పుట్టిన యువకుడు ఏకలౌడూలాగ అక్షర జ్ఞానాన్ని నేర్చుకొని గొప్ప కవిగా ఎదగటం అస్సరసాధ్యమని, జగదీష్ అన్నారు. అందేశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ జయహెూ తెలంగాణ అనే గేయంతో తెలంగాణ ప్రజల్ని, తెలంగాణ ఉద్యమ సాధనలో సకలజనులను మలిసింది. మాయమైపోతున్నరమ్మ మనిషన్నవాడు. మచ్చుకైనా కానరాడే మానవత్వం ఉన్నవాడు. అనే గేయంతో మనిషి తత్వాన్ని తట్టి లేపిందని జగదీష్ పేర్కొన్నరు.తెలంగాణ ప్రభుత్వం అందెశ్రీ ప్రతిభను గుర్తించి గత సంవత్సరం కోటి రూపాయల నజరానా ఇవ్వటం అభినందనీయం అని జగదీష్ అన్నారు.రెండు దశాబ్దాలకు పైగా జీవించాల్సిన కవి అర్ధాంతరంగా అమరుడవడం బాధాకరమైన విషయమని సంతాపం తెలియజేశారు. తెలంగాణ మట్టి మనిషిని ప్రజలు కోల్పోయారనీ జగదీష్ రివార్డర్ పిస్తూ, కొనియాడారు.

# సెమీ క్రిస్మస్ సంబరాలు విజయవంతం చేయండి

## -ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి ఏనోష్ కుమార్

**కల్లూరు నవంబర్10(సూర్య న్యూస్):**

డిసెంబర్ 9 న మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కినేని వారి గ్రౌండ్స్ నందు నిర్వహించనున్న సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఏనోష్ కుమార్ క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐసీసీ మండల అధ్యక్షులు రెవరెండ్ టీ ఎబినేజర్ అధ్యక్షతన టీజీఎం వర్షిప్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సెమీ ఐక్య క్రిస్మస్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించాలంటే క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. మానవాళి ని రక్షించేందుకు జన్మించి శిలువ వేయబడిన ఏసుక్రీస్తు జన్మ రహస్యం ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. మనిషి జీవన శైలిలో కొరవడుతున్న ప్రేమ, శాంతి, సమాధానం ఆవశ్యకతను ఐక్య క్రిస్మస్ వేడుకల్లో అవగాహన కల్పిస్తారని కావున ప్రతి ఒక్కరూ ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమానికి శాంతి సందేశాన్ని అందించడానికి జాన్ వెస్లీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ వాక్య సందేశం అందించనున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు,ఒనేసిము, దయాకర్, జాన్ పరంజ్యోతి, సంజీవరావు, జీవన్ కుమార్, పిడి దాస్, రాజశేఖర్, థామస్, లూకా, మోజేష్, పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ఈ నెల 13న చలో కలెక్టరేట్ ముందు జరిగే ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయండి..

## - పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి.. వై ప్రకాష్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 8)తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఏఐకేఎంఎస్ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో ప్రచారం జనరల్ బాడీ నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ప్రకృతి వైపరీత్యాలకు గత నెల చివరిలో మూడు రోజులపాటు కురిసిన భారీ మొంధ తుఫానుకు దెబ్బతిన్న వరి పత్తి మిర్చి మొక్కజొన్న పంటలను సర్వే చేసి పంటల నష్టపరిహారం చెల్లించాలని తడిసిన పంటలను తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకే ఎలాంటి శరత్తులు లేకుండా కొనుగోలు



చేయాలని అన్ని మండల కేంద్రాలను సిసిఐ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని మధ్య దళారీల దోపిడీ అరికట్టాలని పంటల బీమా ఫజల్ బీమా పథకాలను అమలు చేయాలని పంటలను అన్ని విధాలుగా నష్టపరిచే కోతుల నివారణ చర్యలు చేపట్టాలని తెగిపోయిన చెరువులు కుంటలు రోడ్లు చెక్ డ్యాములు వెంటనే మరమ్మత్తులు చేయాలని మరణించిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని పంటల నష్టం తుఫాను సహాయక చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఈనెల 13న పై సమస్యలపై ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా ప్రదర్శన కార్యక్రమంలో రైతులు కూలీలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు అలెం గురవయ్య చంద్రయ్య సుగుణ వై జానకి సత్యనారాయణ చంద్రక్క గురువమ్మ కోరం గురవయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో దేవుడు కరుణించిన పూజారి కరుణించనివైనం

## -యామాల గోపాలరావు

**వైరా సూర్య ఆర్సి:-**

వైరా మున్సిపాలిటీలో శానిటైజర్ వర్కర్లుగా పని చేస్తున్న వారికి నెలలు గడుస్తున్న ఇంతవరకు జీతాలు చేయకుండా కార్మికుల జీతాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ సుధాకర్ రావు .వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ అధికారులు మొత్తం మున్సిపాలిటీ శానిటైజర్ వర్కర్లకి జీతాల మీద సంతకాలు చేసిన సుధాకర్ మాత్రం సంతకాలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఆ జీతాలు వస్తే ఏంటి నిమ్మలంగా చేస్తాం అంత తొందరేముంది అంటూ నిర్లక్ష్య సమాధానం కార్మికులు అడిగితే చెబుతున్నారు. అలాగే మిమ్మల్ని ఎవరు అడగమంటున్నారు నాకు తెలుసు అంటూ ఒక నియంత లాగా ప్రవర్తించుచు ఉంటున్నారు కార్మికులు ప్రతిరోజు ఉదయం నుండి



సాయంత్రం వరకు చెత్తాచెదారాలు ఎత్తివేసి కడుపు మార్చుకొని పనిచేస్తున్న కానీ నెల నెల జీతాలు ఇయ్యటంలో మేనేజర్ అతి చొరవ చూపుతూ జీతాలు చేయకుండా సంతకాలు పెట్టకుండా వెళ్ళటం తనకే చెల్లుబాటు మున్సిపాలిటీ కమిషనర్ మిగతా అధికారులు మొత్తం జీతాల చెక్కులు మీద సంతకాలు చేసి పది రోజులు అవుతున్న ఒక్క మేనేజర్ సంతకం కోసం పది రోజుల నుండి ఎదురు చూడవలసి వస్తుంది ఇంతవరకు సంతకాలు చేయకుండా ఏదో కుంటి సాకులు చెబుతున్నాడు ఇలాంటి వారిపై పై అధికారులు చర్యలు తీసుకొని కార్మికులకు జీతాలు వెంటనే వేయించవలనని డిమాండ్ చేస్తున్నాం.

# ఆదూరిజస్వంత్"కు సన్మానం

**వైరా సూర్యఆర్సి:**



ఖమ్మం జిల్లా వైరా శాంతినగర్ కి చెందిన. ఆధూరి.జస్వంత్ కు వికారాబాద్ లోని మహావీర్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు గాను జై భీమ్ వారియర్స్ కమిటీ సభ్యులు అందర కలిసి చేయమని సన్మానించడం జరిగింది తోనే కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన జీవనకు ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషమని సభ్యులు తెలియజేశారు నిరుపేదలకు ఉచితంగా సేవ చేయాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టిడిపి నాయకులు . మమ్మీ అర్జున్ మాజీ వాటి సభ్యులు మోదుగ లక్ష్మయ్య. పమ్మిదాసు కుక్కల నాగభూషణం కరిశ రమేష్ చలపతి వినోద్ కుమార్ నరసరావు సతీష్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# 12న ధూప దీప నైవేద్య అర్చక సంఘం కార్తీక వనసమారాధన

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం కార్తీక వన సమారాధన 12 వ తేదీ బుధవారం రోజున ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామం లో మామితోటలో నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా డిడిఎన్ సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ,ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు,కన్వీనర్/కోశాధికారి అన్నావజ్జల ప్రసాద్ శర్మ తెలియజేశారు .ఎర్రుపాలెం మండలం డీడీఎన్ అర్చకుల సహకారంతో నిర్వహించే వన సమారాధనకు జిల్లా లోని డీడీఎన్ అర్చకులందరు కుటుంబ సమేతంగా వచ్చి వన సమారాధనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు వన సమారాధనలో రుద్రాభిషేకం,సత్యనారాయణ స్వామి అర్చన,సాంస్కృతిక కార్యక్రమాలు అర్చకుల పడకలపై అవగాహన అర్చకుల సమస్యలపై చర్చలు అర్చక పెద్దలకు సన్మానం కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. అన్ని మండలాల నుండి అర్చకులు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు

# వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

## - సర్టిఫికెట్స్ ప్రధానం చేసిన ఎంఈఓ దామాల పుల్లయ్య



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలో సోమవారం టి సాట్, టీఎస్ జిహెచ్ఎంఎ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వకృత్వం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో అత్యంత ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ దామాల పుల్లయ్య అభినందించారు. ఈ పోటీలను టీఎస్ జిహెచ్ఎంఎ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొనకండ్ల భాగ్యలక్ష్మి, దాసరి సునీల్ కుమార్ లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థ అభ్యున్నతికి పనిచేసే అధికారులకు ఘన సన్మానం...

## – ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు బదిలీపై కొత్తగూడెం ఏరియా వీ.కే ఓసి ప్రాజెక్ట్ కు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగా మరియు అదేవిధంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కార్మిక వర్గంతో కలిసిమెలిసి ఉత్పత్తి , ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించినటువంటి ఆఫీసర్ నరసింహారావు అని కొనియాడారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ప్రప్రదమంగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కీలకపాత్ర పోషించినటువంటి నరసింహారావు ని అభినందించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు సత్తుపల్లి కిష్టారం ఓసి కి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 28 లక్షల ఉత్పత్తి , రవాణాకు ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సహాయ సహకారాలతో ఉత్పత్తి సాధనకు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అఫ్రోజ్ , రాజశేఖర్ ,గాడల రాజశేఖర్ , అవునురీ రాజేశ్వరరావు ,






సందిరి శ్రీనివాస్ ,సంపత్ , రాజశేఖర్, ఎం.డి అఫ్రోచ్ , హేమంత్ , మేడిపల్లి శ్రీనివాస్, రంగనేని శ్రీనాథ్ వామనమూర్తి , నజీర్ , గుడిపల్లి శ్రీనివాస్ , సుక్రు , కేడం కోటేశ్వర్ యాకూబ్ , బొక్క శ్రీనివాస్ , హమీద్ , బాజీ , సాహెబ్ , మాలోత్ శంకర్ , డి.ఎల్.ఆర్ కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# హమాలి సంఘ నాయకుడు జగ్గాని రాజు మృతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి నవంబర్ 10)సింగరేణి గ్రామంలోని హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్టేషన్ బజార్ హమాలీ జగ్గాని రాజు(56) సోమవారం మృతి చెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజు పరిస్థితి విషమించి మృతి చెందాడు.సీఐటీయు సభ్యుడిగా చురుగా ఉండి రాజు మృతి పట్ల సీఐటీయు నాయకులు సంతాపం తెలిపారు.మృతదేహాన్ని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్ యూనియన్(సీఐటీయు) గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళ్లు అర్పించారు.ఈసందర్ గా వారు మాట్లాడుతూ..32 సంవత్సరాలుగా పనిచేసినా ఎలాంటి ఆధారం లేక పోవటం, రోగానికి సరైన వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. హమాలీలకు సమగ్ర చట్టం లేకపోవడం వలన జీవితాలకు భరోసా కల్పించలేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలీ కూలిపై ఆధారపడిన బాధతుని కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేకుండా పోయిందన్నారు.హమాలి జగ్గాని రాజు మృతదేహానికి నివాళ్లు అర్పించిన వారిలో కారేపల్లి వ్యాపార వర్గాలు,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కేతమళ్ల సారయ్య,ఆరెల్లి రమేష్, తిరుపతయ్య, సంపత్, కేతమళ్ల సైదులు, లాలయ్య, సీతారాములు తదితరులు నివాళ్లు అర్పించారు.

# గ్రామాల్లో కుక్కలు కోతుల బెడదను నివారించండి

## –సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో కుక్కలు కోతుల బెడదను నివారించి వాటినుండి ప్రజలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడివో రవీందర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ గ్రామాలలో కుక్కలు బాగా పెరిగిపోతున్నాయి కుక్కల మూలంగా చిన్నపిల్లలకు వృద్ధులు బజారుకు రావాలంటే భయాందోళన గురవుతున్నారని కుక్కలకి గ్రామాలలో ఆహారాలు దొరక ఏది దొరికితే అది తింటున్నాయని రోడ్లమీద ప్రయాణించే వాహనదారులకు అనుక ోకుండా అడ్డం వచ్చి కిందపడి కాలు చేతులు విరగొట్టుకుంటున్నారని అన్నారు. మధ్యకాలంలో గ్రామాల్లో కొంతమంది కుక్కలు అడ్డ వచ్చి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని కుక్కల వల్ల రానున్న రోజుల్లో ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని ఆరోపించారు.




కుక్కలతో పాటు కోతుల ఇబ్బందులు కూడా ఉన్నాయని చెప్పారు. ఈమధ్య కాలంలో డాక్టర్లు కుక్కల వల్ల రాబిన్ అనే వ్యాధి మనుషులకు సోకే అవకాశం ఉందని సోకుతుందని నివేదికరించి ఉన్నారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునేటట్లు లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కుక్కలను కోతులను నివారించే ప్రయత్నం చేసే ఆదేశాలను ప్రభుత్వాలు అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్కే హుస్సేన్, రాయల సత్యనారాయణ, లావుడియా బావ్ సింగ్, శ్రీకాంత్, రామ తదితరులు పాల్గొన్నారు.

# కోకో క్రీడకు క్రీడాకారుల ఎంపిక



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

అండర్ 14, అండర్ 17 బాల బాలికల కో కో క్రీడాకారుల ఎంపికలను పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ వీఎం బంజర హైస్కూల్లో సోమవారం నిర్వహించారు. ఈ పోటీ లకి 80 మంది బాలురు, 60 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణ మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్ బండి రాము పిఎంసి జడ్.పి.హెచ్.ఎస్ పిఎం బంజర వారి సారథ్యంలో నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. జడ్పీహెచ్ఎస్ లంకపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కోంద్రుపాడు, జడ్పీహెచ్ఎస్ లింగగూడెం, జడ్పీహెచ్ఎస్ తాళ్లపెంట, పీజీ మోడల్ స్కూల్, టీజీఎస్ ఆర్డబ్ల్యూఎస్ అడవి మల్లెల, టి జి బాయ్స్ కుప్పినగుంట్ల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి పి.వి.రామారావు మండల వ్యాయామ ఉపాధ్యాయులు అనంతలక్ష్మి , రవీంద్ర బాబు, అచ్యుత్, నరసింహారావు, కైజర్ పాల్గొనడం జరిగినది. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు 14 వ తారీకు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని ఎంఈఓ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ బండి రాము తెలిపారు.

# గ్రామ పంచాయతీ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

## అందించిన గ్రామ పంచాయతీ నిరుద్యోగ జే.ఏ.సి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామపంచాయతీలో ఎదుర్కొంటున్న సమస్యలు సిబ్బంది వేతనాలు మల్టీపర్పస్ విధానం రద్దు కరోనా టైం లో పదివేల రూపాయలు రాని వారి గురించి గ్రామపంచాయతీ సిబ్బంది చనిపోయినచో పది లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరు కి ఉద్యోగం ఇవ్వాలనీ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం జరిగిన జిల్లాజేఏసీ కమిటీ సమావేశంలో జేఏసీ చైర్మన్ పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించే వరకు జేఏసీ కమిటీ కొనసాగుతుందని పంచాయతీ సిబ్బంది సమస్యలు మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కమిటీ కృషి చేయాలని కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు సమస్యలపై పోరాడాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ పిట్టల మల్లయ్య జిల్లా కోశాధికారి మేకల మల్లికార్జున్ జిల్లా వైస్ చైర్మన్ కొప్పుల నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శులు జాల రామయ్య, బొగ్గుల కృష్ణారెడ్డి, జీ నాగేశ్వరరావు, కాంపాటి మహేష్ , జిల్లా ప్రచార కార్యదర్శి జీడుగు నాగేశ్వరరావు జిల్లా జేఏసీ నాయకులు జి రాందాస్ , బి మంగీలాల్, రమేష్ , వెంకటకృష్ణ,అనుముల మహేందర్, నెల్లూరు ప్రదీప్, డి శ్రీనివాసరాజు ముక్కా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు

# జోనల్ క్రీడల్లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులు



సింగరేణి సూర్య మ్జేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 10)శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘ్నిగ సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారు.కారేపల్లిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ,సోమవారం ముగిశాయి. ఈక్రీడల్లో గురుకుల విద్యార్థులు 30 మెడల్ సాధించి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. 30 మెడల్స్‌లో గోల్డ్%-%11, సిల్వర్%-%14, బ్రాంజ్ మెడల్స్%-%5 తమ విద్యార్థులు సాధించనట్లు తెలిపారు. అండర్%-%17,19 విభాగాలలో అథెలిటిక్ ఓవరాల్ చాంపియన్ అండర్%-%19లో అథెలిటిక్ వ్యక్తిగత చాంపీయన్, అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలో ప్రథమ, అండర్-14 విభాగం చెస్ పోటీలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# పొరుగు జిల్లాలో రైజింగ్ కిడ్స్ పిల్లల కరాటే విజయకేతనం




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

శారీరక దృఢత్వం, చదువు , డాన్స్ అన్నిట్లో తనదంటూ సత్తా చాటింది రైజింగ్ కిడ్స్ ప్రైమరీ స్కూల్..వరంగల్ భద్రకాళి సెంటర్ లో 10 వ నేషనల్ WFSKO కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి అందులో భాగంగా మన ఖమ్మం నుండి కూడా పాల్గొన్నాయి, అందులో రైజింగ్ కిడ్స్ పిల్లలు 10 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 5 కాంస్య పతకాలు సాధించి తమ సత్తా చాటుకున్నారు.

# క్విజ్ -వ్యాసరచనలో రాణించిన మర్లపాడు విద్యార్థులు

మధిర, సూర్య మేజర్ న్యూస్:


వ్యాసరచన ప్రథమ: వడ్డెరపు ఉమాదేవి.


ఉపన్యాస పోటీ ప్రథమ: లక్ష్మి తిరుషా రెడ్డి

టి - సాట్ మరియు టీఎస్ జిహెచ్ఎంఎ సంయుక్తంగా విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి ఉపన్యాస, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - మర్లపాడు విద్యార్థులు నరెడ్ల లక్ష్మీ తిరుషా రెడ్డి(ఉపన్యాసం), వడ్డెరపు ఉమాదేవి (వ్యాసరచన)ప్రథమ స్థానం సాధించాగా క్విజ్ లో ద్వితీయ స్థానం సాధించిన పాఠశాల జట్టు ను ప్రధానోపాధ్యాయులుపి. భీమరాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

-అధికారుల కన్నుగప్పి యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- మధిరలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న 10 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



మధిర, సూర్య మేజర్ న్యూస్:

మధిర నియోజకవర్గంలో ఇసుకాసుర్లు రెచ్చిపోతున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా తవ్వకాలు చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అడిగేవారు, అడ్డుకునేవారు లేకపోవడంతో ఇసుక దందా అంతకంతకు పెరిగిపోతుంది. అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టేందుకు ఎన్నో చట్టాలు ఉన్నా, దానికి సంబంధించిన మరెన్నో అధికారాలు ఉన్నా కండ్ల ముందే జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలు ఆరోపిస్తున్నారు ప్రజలు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇసుక రవాణాకు కొన్ని సడలింపులు కల్పించగా, ఈ అవకాశాన్ని అదునుగా చేసుకొని ఇసుక మాఫియా అక్రమంగా ఇసుక తరలిస్తూ భారీగా డబ్బు సంపాదిస్తున్నట్టు ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేరుతో పర్మిషన్ తీసుకుని, నియంత్రణ లేకుండా ఎక్కువ ట్రిప్పులు నడిపి ఇతర ప్రాంతాలకు కూడా ఇసుకను విక్రయించే ఘటనలు ఎన్నో. మధిర మండలంలో రాయపట్నం బుచ్చిరెడ్డిపాలెం (నక్కలగరువు) వంగవీడు సిరిపురం గ్రామాల నుండి రాత్రులు ఇసుక అక్రమంగా తరలిపోతుంది. దీనిలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం ఇసుక రేవు నుండి శుక్రవారం రాత్రి భారీ స్థాయిలో అక్రమ ఇసుక ఇతర ప్రాంతాలకు తరలిపోతుందని సమాచారం తెలుసుకున్న మధిర రూరల్ పోలీస్ అధికారులు 10 ఇసుక ట్రాక్టర్ల లను పట్టుకొని మధిర రెవెన్యూ కార్యాలయానికి అప్పగించారు.

**అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో....లేదో..**

పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చలనం లేకపోవడం వల్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాల రవాణాకు అడ్డు కట్టేసి భూగర్భ జలాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**మధిర తాసిల్దార్ రాంబాబు వివరణ**



మధిర మండలంలో చిలుకూరు, రాయపట్నం బుచ్చిరెడ్డిపాలెం ఇసుక రేవుల్లో ఇందిరమ్మ ఇళ్ల కూపన్లను ఉపయోగించి ఇసుక తోలడానికి పర్మిషన్ లో ఉన్నప్పటికీ.... కొంతమంది కేటాయించిన సమయం తర్వాత ఇసుకను రేవు నుండి తోలడం చట్టరీత్య నేరం, శుక్రవారం జరిగిన సంఘటనకు నక్కలగరువు జిపి సెక్రెటరీ నుండి వివరణ తీసుకొని మెమో జారీ చేస్తాం... ఇకమీదట ఈలాంటి సంఘటనలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేస్తాం..... మొదటిసారిగా దొరికిన ట్రాక్టర్లకు రూ. 5000/- జరిమానా విధించి ఇసుకను రెవెన్యూ కార్యాలయము నందు ఉంచి, వేలం పాట పెట్టి ఇసుకను కావలసిన వారికి ప్రభుత్వ ఆధీనంలో అమ్ముతాం.

# త్రివేణిలో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



ఈరోజు తెల్లవారుజామున మరణించిన ప్రముఖ రచయిత అందెశ్రీకి త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అంద ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టూ టౌన్ పోలీస్ స్టేషన్లో బిజెపి నేతలు ఫిర్యాదు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):




ఖమ్మం కార్పొరేషన్ 55,56 డివిజన్ వ్యక్తిగత గ్రూప్ కు సంబంధించిన మౌలాలి అనే వ్యక్తి కేంద్ర హెూమ్ సహాయక శాఖ మంత్రి బండిసంజయ్ రిప్ అనే ఫోటో క్రియేట్ చేసి స్టేటస్ షేర్ చేశాడనీ,అందుకు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఖమ్మం టూ టౌన్ బిజెపి అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ అధ్యక్షతన ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతి నిలయం అయినటువంటి ఖమ్మం నగరంలో మునుపేన్నడు లేనివిధంగా ప్రస్తుత రాజకీయ నడుస్తున్నాయని భారతీయ జనతా పార్టీ , అనుబంధ సంఘాలు హిందూ సంఘాలు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వీటి వెనకాల ఒక వర్గంకు సంబంధించినటువంటి వ్యక్తుల ప్రమేయం ఉంటుందనీ,హెూం శాఖ సహాయ మంత్రి బండిసంజయ్ చనిపోయిన విధంగా పోస్ట్ పెట్టడం దేనికి నిదర్శనం అని ఇలాంటి పోస్టల్ పెట్టిన ఖమ్మం 56వ డివిజన్ కు చెందిన మౌలానా అనే వ్యక్తిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, తాజనూతన భద్రం చిన్నికృష్ణ, టి రవీందర్,చంద్రశేఖర్, కన్నెకంటి కృష్ణ చారి,రుద్ర గాని మాధవ్, యుగంధర్ నాయుడు,శ్రీనివాసరెడ్డి,దాసరి వీరభద్రం, దాసరి మధు ,ఉపేంద్రమ్మ, మనోజ్,సన్నీ, గోపి,అఖిల్, పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్‌లో కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు !





ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన కలెక్టర్ గ్రీవెన్స్ లో 48వ డివిజన్ కార్పొరేటర్ లితోట గోవిందమ్మ రామారావు డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ (మెజిస్ట్రేట్ -పరిపాలన అధికారి) దురుశెట్టి అనుదీప్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.తదనంతరం కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బైపాస్ రోడ్డు విస్తరణ, తారకరామా ఆటోనగర్ ఆధునికరణ గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణలో భాగంగా జిమ్, పార్క్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, గణేష్ నగర్ రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ డివిజన్ పరిధిలోని పలు డ్రైనేజీలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి గ్రీవెన్స్ లో కలిసి అభివృద్ధి సమస్యలపై ఒక వినతి పత్రం ఇస్తూ ప్రజా అవసర నిమిత్తమైన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగు చర్య తీసుకోవాలని సవినయంగా కోరుతూ కార్పొరేషన్ కమిషనర్ గారికి కూడా ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లగా వారు ఈ వినతి పత్రంపై స్పందించి త్వరిత గతిన పనులను పూర్తి చేసే విధంగా అధికారులతో పర్యవేక్షణ చేయించి తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తోట గోవిందమ్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్తోట రామారావు, వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, నిరంజన్, రవీందర్, సత్యం, నవీన్, మహేష్, మధు, వీరేందర్, లింగారెడ్డి, రమణ, ప్రభాకర్,గోపాల్ వీర స్వామి, వెంకన్న పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో విభూది అభిషేకం

## - సహస్ర జ్యోతిర్లింగార్చన





వైరా సూర్య ఆర్సీ:

కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా వైరాలోని శిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం సూత్రాత్మక భవాని శంకర్ స్వామి వారికి విభూదిఅభిషేకం నిర్వహించారు.ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఏదీ కలిసి రాక ఇబ్బందులు పడతారు అని ఏ పాపం చేశామని బాధపడుతుంటారు చాలామంది ఒకవేళ నిజంగా ఏదైనా పాప కర్మ ఉండొచ్చు లేకపోవచ్చు ఒకవేళ ఉంటే ఎటువంటి పాపకర్మనుండైనా విముక్తి కలిగించేది శివుని అభిషేకం శివుడు ఐశ్వర్య కారకుడని ఎన్నో ఆటంకాలు తొలగించి సంతోషాన్ని ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడని మందిర పూజారి ఆశీస్ పాండే తెలిపారు సూర్యుడు అస్తమించే సమయంలో ప్రదోషం వేల గృహంలో కానీ దేవాలయ సమీపంలో గాని నదీ తీరం దగ్గరలో ఎక్కడైనా రెండు అంగుళాల మించిన చిన్న శివలింగాన్ని పెట్టి విభూతి నీటిలో కలిపి ఆ నీటితో అభిషేకం చేయాలని తెలిపారు విభూతి అభిషేకం చేసేటప్పుడు సంకల్పం చెప్పుకోవాలని మామ ఇహ జన్మని పూర్వజన్మణి జన్మంతకృత పాపక్షయార్ధం పరమేశ్వర సంపూర్ణ అనుగ్రహ సిద్ధ్యర్ధం ప్రదోషకాలే బస్మాభిషేకం కలిసే ఈ విధంగా సంకల్పం చెప్పుకోవాలని ఓం నమశ్శివాయ అని జపిస్తూ 1018 సార్లు 108 రోజులు





చేయాలని ఇది ఎవరైనా చేయొచ్చని ఏదైనా ఆటంకాలు వచ్చి ఆపిన మళ్ళీ కొనసాగించాలని తెలిపారు శివునికి విభూతితో నీటితో చేసే ఈ అభిషేకం బస్మాభిషేకం చేసేటప్పుడు నష్టగా ఉండాలని ప్రదోష కాల సమయంలో ఈ పూజ మొదలుపెట్టేటప్పుడు స్థానమాచరించి రోజం తాటం నమశ్శివాయ అని జపించాలని ఆశిష్ పాండే తెలిపారుసాయంత్రం సహస్ర నామార్చన సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ -బండారు

ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్,:-



మండల పరిధిలోని పెద్ద గోపవరం గ్రామంలో డి సి ఎం ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని తెలిపారు. ముఖ్యంగా మధిర మార్కెట్ పరిధిలో గల మధిర,బోనకల్,ఎర్రుపాలెం మండలాలలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేసామన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి,పిసిసి డైరెక్టర్ శీలం ప్రతాపరెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి.ఏఈఓ.సాయి శివ,ఆత్మ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మార్కెట్ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, షేక్ ఇస్మాయిల్, యన్నం వెంకటేశ్వర్ రెడ్డి, ఇనపనూరి వసంత కుమార్,పిఏసిఎస్ ఉపాధ్యక్షులు షేక్ జానీ భాష,కుడుముల గాంధీ నారాయణరెడ్డి,షేక్ ఫరూక్, లక్కిరెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా 10th WFSKO కరాటే పోటీలలో ప్రతిభ చాటిన త్రివేణి విద్యార్థులు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



9వ తారీఖు వరంగల్ నగరంలో ని కీర్తి గార్డెన్స్ లో జరిగిన సౌత్ ఇండియా WFSKO కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన కీర్తన కట ఈవెంట్ లో మొదటి స్థానం, స్టాలిన్ కుమితే ఈవెంట్ లో మొదటి స్థానం మరియు కట ఈవెంట్ లో ద్వితీయ స్థానం, చరిత్ జోయల్ కటా ఈవెంట్లో ద్వితీయ స్థానం సాధించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్యులర్ మరియు కోకర్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం సమాజానికి తీరని లోటు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ జయహో తెలంగాణ అందించిన అందె శ్రీ కంఠం మూగబోయింది. మాయమైపో యాడన్న మనిషన్నవాడు అన్న స్వరం ఆగింది. జనజాతరలో దద్దరిల్లిన కంఠం కనుమరుగయింది.ప్రజా ఉద్యమకారుడు, కవి, రచయిత, వాగ్గేయకారుడు అందె శ్రీ మరణం సమాజానికి తీరని లోటని కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. అందె శ్రీ నంది అవార్డు, అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ అవార్డు, దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, జానకమ్మ జాతీయ పురస్కారం, లోక నాయక్ పురస్కారాలతో పాటు అనేక అవార్డులు పురస్కారాలు అందుకున్న మట్టిలో మాణిక్యం అందెశ్రీ అని ఆయన మరణం సమాజానికి సాహితీ లోకానికి తీరని లోటని ఈ సందర్భంగా గోపిశెట్టి పేర్కొంటూ జోహార్లు అర్పించారు.

# మేర యువ భారత్ క్రీడా పోటీల పోటీలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలను నిర్వహించారు. మేరా యువ భారత్ మినిస్ట్రీ ఆఫ్ అఫైర్ అండ్ స్పోర్ట్స్ సహకారంతో కోవెల వెల్ఫేర్ మా అసోసియేషన్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ వారు కబడి, షటిల్, పరుగు పోటీలు వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు విజేతలుగా నిలిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఈటీ బండి రాము, ఓ సత్యనారాయణ, ప్రిన్సిపల్, రత్నాకర్, కోచ్ అచ్యుత్, కోవెల శ్రీ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ సెక్రటరీ కే కిషోర్ పాల్గొన్నారు.

ఘనంగా యాదవ సంఘ

## వనమహోత్సవం

- యాదవులు రాజకీయాల్లో, క్రీడల్లో అన్ని రంగాల్లో రాణించాలి
- జూపల్లి రమేష్ ను యాదవ్ సంఘ ప్రముఖులను సన్మానించిన సంఘ నాయకులు
- చదరంగం క్రీడాకారిని భవ్య శ్రీ లక్ష్మీ ను సన్మానించిన తహసిల్దార్ రామకృష్ణ, సంఘ నాయకులు

11లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 11నవంబర్ 2025



## బాలికలు విద్యకు
# మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**జూలూరుపాడు కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

- విద్య ద్వారా మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారు
- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- స్టోర్ రూమ్, కిచెన్ తనిఖీ పరిసరాల పరిశీలన
- మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బాలికలతో వాకబు
- బాలికలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్
- కేజీబీవీ కి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు.కేజీబీవీ విద్యాలయంలోని స్టోర్ రూమ్, కిచెన్, మెనూ తయారీని కలెక్టర్ తనిఖీ చేసారు. పాఠశాల బాలికలతో మాట్లాడుతూ చదువుతో మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారని, చదువుతోనె సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని, ఉన్నత విద్యలో



గొప్ప ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. బాలికలు కనీసం డిగ్రీ చదువు పూర్తి చేసుకున్న అనంతరం మాత్రమే వివాహం విషయంపై నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.మిగతా 2లో

## సింగరేణి పరిరక్షణకు
# పటిష్టమైన చర్యలు చేపట్టండి



- సింగరేణి పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షన్ అమలుకు సిఫారసు చేయండి
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి ద్వారా థర్మల్ పవర్ ప్లాంట్ నెలకొల్పండి
- బొగ్గువెలికితీత పనులను అదనపు కార్మికులతో చేపట్టాలి
- సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో గుండెరోగులకు క్యాత్లాగ్ ఏర్పాటు చేయాలి
- గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని
- సింగరేణి సి అండ్ ఎండితో చర్చలు జరిపిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థ పరిరక్షణకు యాజమాన్యం పటిష్టమైన చర్యలు చేపట్టి కోల్ బెల్ట్ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్




(ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సోమవారం సంస్థ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం సింగరేణి భవన్లో అయన స్ట్రక్చరల్ సమావేశం సందర్భంగా మూడు గంటలపాటు చర్చలు జరిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతాల్లో విస్తారమైన బొగ్గు నిక్షే పాలు ఉన్నాయని, నూతన గనులు ఏర్పాటుచేయడం ద్వారా బొగ్గువెలికితీసి ఈ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. మిగతా 2లో



## గంజాయి హాట్ స్పాట్స్‌ను
# తరచుగా తనిఖీ చేయాలి

- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

2లో

# జాబ్ మేళాను సద్వినియోగ పర్చుకోండి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఈ నెల 19 వతేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.సోమవారం ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ నెల 19 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ,మణుగూరులో హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి




పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారని, మణుగూరులో 4,000 మంది పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మిగతా 2లో

# బాలికలు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)



అనంతరం విద్యార్థినీలతో కలసి కలెక్టర్ భోజనం సమయంలో క్యూ లో నిలబడి భోజనాన్ని తీసుకున్నారు. బాలికలతో భోజనానికి కూర్చొని మాట్లాడారు. ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్య అనంతరం ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఏ ఉద్యోగాల్లో స్థిరపడతారని కలెక్టర్ బాలికలను ప్రశ్నించారు.కొందరు బాలికలు తాము ఎంబిబిఎస్ చదివి డాక్టర్,బి టెక్ చదివి ఇంజనీర్ లు అవుతామని కలెక్టర్ కు తెలిపారు.కేజీబీవీ లో విద్యార్థినులను చదివిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.కేజీబీవీ పాఠశాల నిర్వహణ పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తు ఎస్ ఓ పద్మజ ను అభినందించారు.

### మౌలిక వసతులు కల్పించాలని కేజీబీవీ ఎస్ఓ పద్మజ వినతి

కేజీబీవీ పాఠశాల ఆవరణంలో బాలికలు క్రీడలు ఆడుకునేందుకు ప్లే గ్రౌంగ్ లో నీరు నిలుస్తోందని గ్రావెల్ అవసరం ఉందని తెలిపారు. ఆధునిక పరిజ్ఞానాన్ని అభ్యసించేందుకు పాఠశాలలో కంప్యూటర్లు అవసరమని, బాలికల బెడ్ రూమ్ లలో దోమలు రాకుండా కిటికీలకు మెస్ ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.కేజీబీవీ పాఠశాలకు వచ్చే దారి ఎస్సీ హాస్టల్ నుంచి కేజీబీవీ వరకు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పాఠశాల ఎస్ఓ పద్మజ,పీడీ సావిత్రి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తానని జితేష్ వి పాటిల్ హామీ ఇచ్చారు. సోలార్ ఎల్ ఈడి బల్బులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్,ఎంపీడీఓ పూరేటి అజయ్ ఎంపీడీఓ కార్యాలయం సూపర్నెండెంట్ తాళ్లూరి రవి,ఎంపీఓ తులసిరామ్,జూలూరుపాడు పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా, కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు
# పటిష్టమైన చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)




సంస్థలో అదనపు కార్మికులు ఉన్నారని పదేపదే చెపుతున్న యాజమాన్యం నూతన గనులు ఏర్పాటు చేసి కార్మికులను సర్దుబాటు చేయాలని, ప్రవేటు సంస్థలకు బొగ్గుగనులను అప్పగించే కేంద్ర చర్యలను అడ్డుకోవాలన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సంస్థ ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని, ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన అన్నిరకాల వనరులున్నాయని అధికారు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సంస్థలో పనిచేసి పదవి విరమణపొందిన సుమారు 10వేలా మందికి పైగా మాజీ కార్మికులు కేవలం రూ.వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్నారని, వీరికి ప్రభుత్వం అందించే పెన్షన్కు సిఫారసు యాజమాన్యం చేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ప్రభుత్వం నుంచికూడా సానుకూల స్పందన లభించిందని తెలిపారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో, ఏరియా ఆస్పత్రుల్లో గుండె సంబంధిత కార్మిక రోగుల కాట్లాగ్ ఏర్పాటు చేసి అందుకు సంబందించిన మెరుగైన వైద్యం, ఆధునిక పరికరాలు ఆస్పత్రుల్లో అందుబాటులోకి తేవాలని సూచించామని తెలిపారు. తమ ప్రతిపాదనలపై సంస్థ సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన తమ ప్రతిపాదనలు అమలుచేసేందుకు యాజమాన్యంపై వత్తిడి తెస్తామని కూనంనేని తెలిపారు.

# జాబ్ మేళాను సద్వినియోగ పర్చుకోండి

(మొదటిపేజీ తరువాయి)

పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ ఎంసీఏ పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్, చదివిన విద్యార్థిని విద్యార్థులు, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడునని తెలిపారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా .హెచ్ ఆర్ హెల్ప్ లైన్ 9640208140,9032828140 నెంబర్ కి కాల్ చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏరియా జి ఎం దుర్గం రాంచందర్ , ఎస్వోటూజిఎం శ్రీనివాస చారి, డిజిఎం పర్సనల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఎటిఏ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**



మండలం కేంద్రంలోని యం. పి.పి.యస్ అశ్వాపురం పాఠశాల వద్ద ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఎ.టి.ఎ)సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా ఎ.టి.ఎ అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు యల్.పి.యల్.హెచ్.యం హాజరై ఎ.టి.ఎ జెండాను ఎగరవేయడం ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా నవంబర్ 16 తేదీన జోడేఘాట్ నందు జరిగే .టి.ఎ రాష్ట్ర మహాసభలకు అశ్వాపురం మండలం నుండి అధిక సంఖ్యలో ఎ.టి.ఎ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆదేశించారు.అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఎ పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి. ఆర్. సి గడువు రెండు సంవత్సరాల పూర్తయిన కూడా పి. ఆర్. సి ని ప్రకటించకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరగా పి. ఆర్.సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి మండలం ఎ. టి.ఎ సభ్యులు కొండయ్య, వెంకటేశ్వరరావు , శ్రీనివాస్, బాలకృష్ణ , నాగమణి మరియు బక్కయ్య పాల్గొన్నారు.




# గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి

- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

పాల్వంచ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.



## డీఎస్సీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల
# వేతనాలు వెంటనే మంజూరు చేయాలి

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

2008 డీఎస్సీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే బిల్లులు చేసి ప్రతిపాదనలు పై స్థాయి అధికారులకు పంపించాలని అలాగే మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ అన్నారు.ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో స్థానిక ఎంఈఓ కొమరం శాంతారావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేష్, మండల నాయకులు వీరన్న,రవి సమ్మక్క,పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం నుండి పంచారామాలకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రలైన పంచారామాల దర్శనం కోసం కొత్తగూడెం ఆర్టీసి డిపో వారు ఆదివారం రాత్రి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు.ఈ బస్సులో ఇక్కడ నుండి 32 మంది భక్తులు బయలుదేరి వెళ్లారు. కొత్తగూడెం నుండి బయలుదేరిన ఈ బస్సు అమరావతి, భీమవరం పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట పుణ్యక్షేత్రాల దర్శన కోసం భక్తులు బయలుదేరి వెళ్లారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటా కొత్తగూడెం డిపో నుండి అధికారులు భక్తుల కోసం ఏర్పాటు చేస్తుంటారు. అందులో భాగంగానే ఆదివారం రాత్రి కొత్తగూడెం డిపో నుండి బస్సు బయలుదేరి వెళ్లింది. గత వారం రోజుల ముందు నుండే టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న భక్తు లు ఆదివారం రాత్రి 9 గంటలకు కొత్తగూడెం డిపోకు చేరుకోగా అక్కడ నుండి బస్సు బయలుదేరింది.ఈ కార్యక్రమంలో డిపో ఎం. ఎఫ్ రత్నం, ట్రాఫిక్ ఇంచార్జ్ విజయలక్ష్మి, సూపర్వైజర్లు జిసి శేఖర్, డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.

## అందెశ్రీకి నివాళులు అర్పించిన టీజేఎస్ నాయకులు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రముఖ కవి రచయిత జయ జయహే తెలంగాణ గేయ రచయిత తెలంగాణ ఉద్యమ కారుడు అందెశ్రీ చిత్రపటానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి పూలదండ వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందెశ్రీ గుండెపోటుతో ఇంటిదగ్గర కుప్పకూలి గాంధీ ఆసుపత్రిలో మరణించిన విషాదకరమైన సంఘటన తెలంగాణ జన సమితి పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిందని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ తన రచనల ద్వారా పాటల ద్వారా ఎంతో మంది తెలంగాణ ప్రజలను చైతన్యం చేసిన మహాకవి తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ రచయిత ఉద్యమకారుడిని తెలంగాణ కోల్పోవడం ఎంతో బాధాకరం తెలంగాణ రాష్ట్రానికి సామాజిక చైతన్య కారుడు




తెలంగాణ స్వరాష్ట్రం కోసం గుంతెత్తి నినదించిన ఉద్యమ చైతన్య దీపిక అందెశ్రీ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా కమిటీ పక్షాన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి నాయకులు మద్రి మధు. మేడేపల్లి రాజేష్. కాకర్ల రామారావు. గుడూరు శ్రీనివాస్ రెడ్డి. నాగమ్మ .సుందర్. పాటి సాయి తదితరులు పాల్గొన్నారు



## అశ్వరావుపేట లో చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం

- పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు అశ్వరావుపేటలోని ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద , ఏజి కాలేజ్, అశ్వరావుపేట, భద్రాచలం రోడ్ వద్ద మూడు టీములతో నాకాబంది నిర్వహించి వాహన తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ముఖ్యంగా గంజాయి వంటి డ్రగ్స్ మొదలైన వాటిపై తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, అశ్వరావుపేట ఎస్సై యయాతి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.





## కార్తీక మాసం మూడో సోమవారం...

- శివాలయాలకు పోటెత్తిన భక్తులు..
- ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మహాశివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం, ఈ మాసంలో మహాదేవుడును భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైంది విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకమాసంలో భక్తులు నదులు, కోనేరులో పుణ్య స్నానాలు ఆచరిస్తుంటారు. శైవా క్షేత్రాల్లో అరటి దుప్పలు, ఉసిరి, కొబ్బరి చిప్పలు, పిండి ప్రమిదలలో దీపాలు వెలిగిస్తుంటారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటారు. ఆలయ ప్రాంగణం మొత్తం శివనామస్మరణతో మార్మోగుతుంటాయి. కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. వేక్కువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఈశ్వరుడుని దర్శించుకున్నారు. అనంతరం మహిళలు ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్ల వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. గ్రామంలోని ఆర్య వైశ్య మహిళలు ఆలయ ప్రాంగణంలో లలితా పారాయణం చేశారు.

**-ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ :-**

ఆలయ ప్రాంగణంలో దాతల సహాయ సహకారాలతో ఆలయ సిబ్బంది ప్రతి సోమవారం అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు. కార్తీక మాసం సోమవారం పురస్కరించుకొని అన్న ప్రసాదం స్వీకరించడం కొరకు భక్తులు పోటెత్తారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా అన్ని వసతులను ఆలయ సిబ్బంది, పాలకమండలి ఏర్పాటు చేశారు.

### గంజాయి వంటి మత్తు పదార్థాలను
## రవాణా చేస్తే కఠిన చర్యలు

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**
చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు నాకాబంది నిర్వహించడం జరిగింది. ఈ నాకాబందిలో అన్ని రకాల వాహన తనిఖీలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మందలపల్లి క్రాస్ రోడ్, అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించారు . ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలందరూ కూడా డ్రగ్స్



రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేయవలసిందిగా దమ్మపేట పోలీస్ వారి తరపున పిలుపునిచ్చారు. ఈ తనిఖీలలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, అదనపు ఎస్సైలు బాలస్వామి, రాఘవయ్య, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలి

- ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి
- ఆర్. మధుసూదన్ రెడ్డి.

**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
రైల్వే బ్రిడ్జి దగ్గర నుండి బి టి పి ఎస్ వరకు రోడ్డు డ్యామేజ్ అయిన దగ్గర బీటీ వేసి ప్యాచ్ వర్క్ లు చేయాల్సి ఉండగా అలా చేయకుండా రోడ్డు వెంబడి మట్టి , యాష్ కంకర పోయడం వలన ఆ ప్రాంతం నుండి వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వెంటనే దుమ్మును నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని



సీపీఐ ఎం ఎల్,మాస్ లైన్ ప్రజా పంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. దుమ్ము, ధూళి పీల్చడం వలన దగ్గు, జలుబు, ఊపిరితిత్తులకు సంబంధించిన రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల, ప్రాణాల పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి కనీసం దుమ్ము లేవకుండా వాటర్ చల్లించి దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇదే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని వాహనాల రాకపోకలను అడ్డుకుంటామన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 16 మందికి జరిమానా



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 16 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున దమ్మపేట కోర్ట్ జడ్జ్ భవాని జరిమానా విధించడం జరిగిందని యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇద్దరు వ్యక్తులకు మూడు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు . తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోనబడతాయని హెచ్చరించారు.

## అందెశ్రీ ఆకస్మిక మృతి పల్లె పాటకు తీరని లోటు



- ఆర్.మధుసూదన్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరనిలోటని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజా పందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. అందెశ్రీ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి, ఆయన తోటి వాగ్గేయకారులకు సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ప్రజా గేయ రచయిత, ప్రజా పాటకు ఒక ప్రతినిధి, దిక్కార కవి, పాటను ప్రభువుల మెప్పునకు అప్పగించని కవి, పేదరికం భరించిన ప్రజాపాటకు చిరునామాగా నిలిచిన కవి, అరుదైన గాయకుడు అని అన్నారు. మాయమైపోతున్న మనిషిని పట్టుకు రావాలని తపించినవాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా... కొలిచి మొక్కితే అమ్మ రా అని తాత్వికతను చాటినవాడు. తెలంగాణ మట్టి పరిమళాలను, పోరాట గాధలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి అన్నారు. శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజా గీతా కారుడు అందెశ్రీకి విప్లవ జోహార్లు అర్పించారు.



## పంట పొలాలకు సొంత ఖర్చులతో రహదారి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని ముురుట్ల గ్రామానికి చెందిన రైతులు గ్రామ పంట పొలాలకు వెళ్లే రహదారిని తమ సొంత ఖర్చు లతోనే రహదారి ఏర్పరచుకు న్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రూ 40, వేలతో రహదారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముురుట్ల గ్రామస్తులు కుంజా వీరభద్రం, ముడిగా సత్యం, మోకాళ్ళ జగన్, మాడీగా గణేష్, కృష్ణ, రాధాకృష్ణ, టి.కృష్ణ, మేకల స్వామి, బండ సుధాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.









# అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- విజేతలుగా ఖమ్మం,హైదరాబాద్
- ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించాలి
- ఏడూళ్ల బయ్యారం దేశానికే స్ఫూర్తిగా నిలిచింది
- కంది ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు భేష్
- అధికారులకు ఎమ్మెల్యే ప్రశంసలు

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్)-**

పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి బాల,బాలికల కబడ్డీ పోటీలు సోమవారం అట్టహాసంగా ముగిశాయి.ఈ పోటీల్లో బాలికల విభాగంలో ఖమ్మం జట్టు,బాలుర విభాగాల్లో హైదరాబాద్ జట్టు విజేతలుగా నిలిచాయి.చివరి రోజున ఫైనల్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. బాలికల విభాగంలో నల్గొండ, ఖమ్మం జిల్లాల క్రీడాకారులు పోటీపడ్డారు. చివరకు ఖమ్మం జిల్లా విన్నర్‌గా, నల్లగొండ



జిల్లా క్రీడాకారులు రన్నర్‌గా నిలిచారు. బాలుర విభాగంలో ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలు తలపడ్డాయి. హైదరాబాద్ జిల్లా విన్నర్‌గా, ఖమ్మం రన్నర్‌గా నిలిచాయి.ముందుగా ఈ క్రీడలకు ముఖ్యఅతిధిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ , డీఎఫ్ఓ కోటేశ్వరరావు , ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.చివరిరోజు ఫైనల్ మ్యాచ్ లను తిలకించేందుకు ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు.

**-దేశ చిత్రపటంలో మా గ్రామం కనిపించాలి**

అనంతరం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో కంది ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మా గ్రామమైన ఏడూళ్ల బయ్యారం దేశ చిత్రపటంలో కనిపించాలని ఇక్కడ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించామన్నారు.గ్రామస్తులు, అధికారుల సహకారంతో విజయవంతం అయ్యాయని..ఇదే స్ఫూర్తితో జనవరి నెలలో జరిగే బాలుర అండర్-17 జాతీయస్థాయి కబడ్డీ పోటీలను మరింత ఉత్సాహంతో నిర్వహిస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు.మండలంతో పాటు జిల్లా స్థాయి అధికారులు బాగా శ్రమించి పోటీలను విజయవంతం కావడానికి నిత్యం శ్రమించారన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో డిఎస్పీ ఆధ్వర్యంలో సి ఐ వెంకటేశ్వరరావు,ఎస్సై సురేష్ లు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.కార్యక్రమంలో ఎం ఈ ఓ కొమరం నాగయ్య,పి డి వీరన్న,గంగిరెడ్డి వెంకటరెడ్డి,తహసీల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపీడీఓ సంకీర్త్, ఎంపిఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జిమ్ ప్రారంభం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులు లక్ష రూపాయల తో ఏర్పాటు చేసిన జిమ్ ను రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహా కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ డిగ్రీ కళాశాల అభివృద్ధి లో పూర్వ విద్యార్థి సంఘం కీలకం పనిచేస్తోందన్నారు. చదువుకున్న కళాశాల రుణం తీర్చుకొనేందుకు చేస్తున్న కృషి ని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ పాల్వంచ డిగ్రీ కళాశాల కు న్యాక్ ఏ గ్రేడ్ రావడానికి పూర్వ విద్యార్థుల కృషి మరువలేమన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు దీటుగా అత్యధిక అడ్మిషన్లు చేసి ఆదర్శంగా నిలిపామని పద్మ తెలిపారు. కళాశాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పూర్వ విద్యార్థులు అండగా నిలవాలని కోరారు.

**విద్యార్థులకు వ్యాయామం అవసరం: రమేష్**

పాల్వంచ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పసునూరి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు వ్యాయామం అవసరం అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఎక్కువ మంది నిరుపేద విద్యార్థులు ఉన్నారని వారు బయటకు వెళ్లి జిమ్ లో చేరాలంటే ఇబ్బంది పడుతున్నారు. అందుకే పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలు విరాళాలు సేకరించి విద్యార్థుల కు



కళాశాలలో నే జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది.చదుకున్న కళాశాల అభివృద్ధి కి తమవంతు సహాయం చేస్తున్నామన్నారు. గతంలో రూ.2.50 లక్షలతో స్కూటర్ స్టాండ్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే కళాశాలకు రూ. 1.80 లక్షలతో కుర్చీలు అందజేయడం జరిగింది. అడగానే సహాయ సహకారాన్ని అందించిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల కు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు ఎర్రపాటి కృష్ణ, వెంకట్, నాగేశ్వరరావు, కుర్మా విజయ రావు, కోటగిరి రాంబాబు, కృష్ణా, నర్సింహా రావు, మాధవి, పావని, రాధిక తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా యాదవ సంఘ వనమహోత్సవం

- యాదవులు రాజకీయాల్లో, క్రీడల్లో అన్ని రంగాల్లో రాణించాలి
- జూపల్లి రమేష్ ను యాదవ్ సంఘ ప్రముఖులను సన్మానించిన సంఘ నాయకులు
- చదరంగం క్రీడాకారిని భవ్య శ్రీ లక్ష్మీ ను సన్మానించిన తహసిల్దార్ రామకృష్ణ, సంఘ నాయకులు

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాల చెరువు గ్రామంలో మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా నాయకులు కూరాకుల నాగభూషణం, జంగా సత్యనారాయణ, కర్రీ వెంకటేశ్వర్లు ఉసిరి మొక్కకు పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్ష్మించాలనే సంకల్పంతో ముందుకు రావాలని యాదవ్ సోదరులకు పిలుపునిచ్చారు.కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ తహసీల్దార్ రామకృష్ణ ముఖ్య అతిథిలుగా హాజరై, జాతీయ స్థాయి చెస్ క్రీడాకారిణి కేశిబోయిన భవ్య శ్రీలక్ష్మిను శాలువ కప్పి సన్మానించారు.

కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ తన 20 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో 70 నుండి 80 శాతం యాదవులు తమ వెంట ఉండే తనను స్థాయికి వచ్చేలా చేయటానికి కృషి చేశారని యాదవ సంఘం సహోదరులు ఎటువంటి సమస్య వచ్చినా వెన్నంటే ఉంటానని యాదవ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే సహాయ సహకారాలు యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్నారని ఎదవలు అందరూ ఒకే తాటిపై నిలబడి వారి సమస్యలను పరిష్కరించే మార్గాన్ని ఎంచుకోవాలని ఆకాంక్ష్మించారు.తహసీల్దార్ మాట్లాడుతూ – "మన ప్రాంత యువత విద్యతో పాటు క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలవాలి. ప్రభుత్వం, సంఘాలు, ప్రజలు కలిసి భవిష్యత్తు తరాన్ని ప్రోత్సహించాలి. భవ్య శ్రీలక్ష్మి లాంటి ప్రతిభావంతులు మన అశ్వారావుపేట గర్వకారణం అన్నారు..యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజ సేవ, విద్యా ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో యాదవ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా నాయకులకు మండల నాయకులకు ప్రముఖులకు మండల యాదవ సంఘం ఘనంగా సన్మానించిన అనంతరం జరిగిన పిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆల నాగేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు,ఆలా సత్యనారాయణ, పేరం నాగబాబు యాదవ్,వేముల నాగేశ్వరావు,రాచూరి సత్యనారాయణ, వేల్పుల సత్యనారాయణ, యాదవ సంఘం మండల నాయకులు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవాది పుట్టినరోజు వేడుకలు

- సాయిబాబా ఆలయంలో పూజలు
- కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపిన పెండ్యాల విజయభాస్కర్,ఆర్యవైశ్య సోదరులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**




మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ ,మండల ఆర్యవైశ్య సోదరులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను విజయభాస్కర్ కత్తిరించి మిఠాయిలు పంచి అమరవాది లక్ష్మీనారాయణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కంచర్ల రామారావు, తొండెపు సుబ్బారావు కొదుమూరి రమేష్,పెండ్యాల రామ నరసింహారావు, పెరుమాళ్ల వాసు, చిట్లూరి మహేష్, ఉడతా వెంకటేశ్వర్లు, వేముల నాగేశ్వరరావు, ఉడుతా పూర్ణచంద్రావు, పెండ్యాల మురళి, వందనపు రామారావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం...మహాదానం

**-కోల్ ట్రాన్స్ పోర్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని మండలరోజులు అత్యంత నియమనిష్టలతో ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప, దుర్గామాత, శివ మాలలు ధరించిన స్వాములకు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని కోల్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సమితి సింగారం గ్రామపంచాయితీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలో గల రామాలయం పీఠం గురుస్వాములు పాటి వెంకటేశ్వర్లు, కొంగరా ఏడుకొండలు ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు కొండా మురళి కృష్ణ మాధురి లత దంపతులు, వికెఎమ్ ప్రసాద్ స్రవంతి (అన్నంనేని ప్రసాద్) దంపతులు, అన్నంనేని రాజేశ్వరరావు సరోజిని దంపతులు, పిండిగ రఘు వరన్, ప్రేమ్ లత దంపతులు మాలధరించిన 200 మంది స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా కోల్



ట్రాన్స్ పోర్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాసంలో దీక్షలు చేపట్టిన స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి.. సన్మార్గంలో నడిచేలా చేస్తుందని గురుస్వాములు తెలియజేశారు. కార్యక్రమంలో యాకయ్య గురుస్వామి, తనుగుల శ్రీను గురుస్వామి, లాలూ గురుస్వామి, కళ్యాణ్ బాబు గురుస్వామి కనకదుర్గా మలేశ్వర భవాని స్వాములు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి

**కోపరేటివ్ చైర్మన్ గొగ్గెల రామయ్య**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**




ఆళ్లపల్లి మండల కేంద్రంలోని మొక్కజొన్న,వడ్లకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య భద్రాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, డిసిఓ శ్రీనివాసరావు,ఖమ్మం మార్క్ ఫెడ్ అధికారులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉమ్మడి గుండాలలో కోపరేట్ సొసైటీ కేంద్రం ఏర్పాటు చేయడంతో, ఆళ్లపల్లి మండల రైతులకు మొక్కజొన్నలు,వడ్ల కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో వ్యయప్రయాసాలతో గుండాల కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, ఈనేపథ్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలోనే మొక్క జొన్నలు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెడు మూలాన రైతులకు ఎంతో సులభతరంగా ఉంటదని వారు విజ్ఞప్తి చేశారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్లో

## పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారిలో ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించగా సత్తుపల్లి సబ్ జైలుకి రిమాండు నిమిత్తం తరలించారు.

ఐదుగురు వ్యక్తులకు ఒక్క రోజు కమ్యూనిటీ సర్వీస్ తోపాటు ఒక్కొక్కరికి 1000/- రూపాయల జరిమానా విధించడం అయినది.ఈరోజు దమ్మపేట జే ఎఫ్ సి ఎం కోర్ట్ మెజిస్ట్రేట్ భవాని జరిమానాలు మరియు శిక్షలో విధించారు.ఈ సందర్భంగా మద్యం తాగి డ్రైవింగ్ చేయు వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట పోలీస్ శాఖ హెచ్చరించారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఇల్లందు డీఎస్పీ .ఎన్.చంద్రబాను.**
**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**




టేకులపల్లి మండల ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి .ఎన్. చంద్రబాను సోమవారం తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, చైతన్యం– డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ,టేకులపల్లి పోలీస్ స్టేషన్ నుండి, బస్టాండ్ సెంటర్ వరకు డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. టేకులపల్లి సీఐ. బత్తుల. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు , మండల కేంద్రంలోని 9వ మైల్ తండాలో,కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ )ని నిర్వహించారు. ఇల్లందు డీఎస్పీ మాట్లాడుతూ,సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని,బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని కోరారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే ,టోల్డీ నెంబర్ 1930కు కాల్ చేయాలని, వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. పోలీసులం ఫోన్ చేసాం ,మీ ఖాతా నెంబరు ,సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది, పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని, తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని ,మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు. పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు. మీకు పదే,పదే ఫోన్ చేసి విసిగిస్తే ,మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి, ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని, నమ్మించడానికి చూసి, మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో ,మన సెల్ ఫోన్ నెంబర్ కూడా ,మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి ,అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ,మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలపై టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా,రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దవుతాయన్నారు. మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని తెలిపారు. యువత ఎక్కువమంది మత్తుపానీయా లకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ,ఎంతోమంది ప్రాణాలు వదులుకుంటు న్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే ,యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. స్పెషల్ డాగ్స్ స్క్వాడ్ తో అనుమానం,ఉన్న ప్రదేశాలను తనిఖీ నిర్వహించారు. గంజాయి రవాణా విక్రయాలు, గాంజాయిని వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని గ్లాసులను అతికించే ,గమ్ము సైతం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దళారుల చేతులలో రైతులు మోసపోవద్దు

- ఎమ్మెల్యే కోరం కనకయ్య.
- వరి,మొక్కజొన్నకొనుగోలుకేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండలం బేతంపూడిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ,ప్రజలను మోసం చేసే దళారులపై, అధికారులు కఠిన చర్యలు తీసుకొని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ,వాటిని అరికట్టే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ .చైర్మన్ .లక్కినేని. సురేందర్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మార్కె ట్ చైర్మన్ రాం బాబు, ఎంపీడీఓ మల్లీశ్వరి, మండల ఏవో అన్నపూర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ చారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, లక్ష్మయ్య, పోశాలు, పుణ్యా, సంజయ్, బండ్ల శ్రీను, మధు రెడ్డి, నవీన్, కుమార్, హనుమంతు, భూక్యా సర్దార్, ధర్మ య్య, బానోత్ రవి, బాలకృష్ణ, సుధీప్, రైతులు పాల్గొన్నారు.

# అందెశ్రీ కి నివాళులర్పించిన గొల్లగూడెం కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత పద్మశ్రీ అవార్డు గ్రహీత అందెశ్రీ కి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులర్పించి వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలోగొల్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పొడియం అనిల్ కుమార్, గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూతం వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట సత్య నారాయణ, బొబ్బాల నాగేశ్వరరావు, బొబ్బాల వీరన్న, కమ్మాల యాకయ్య, బొబ్బాల కృష్ణ, మర్రి నాగరాజు,బొక్సిం రవికుమార్, బొబ్బాల సీతారాములు, బారి రామ కృష్ణ, వీరబోయిన మల్లయ్య, రాసాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య ఉప కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండలంలోని 12 ఆరోగ్య ఉప కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సంబంధించి సేవలు అందించినట్లు సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యాధికారి కందుల దినేష్ సోమవారం తెలిపారు. కొత్త గర్భిణీ స్త్రీలను గుర్తించడం, గర్భిణీ స్త్రీలందరికీ రక్తహీనత, బీపీ ,షుగర్ వంటి పరీక్షలు చేయడంజరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీకి లభించే సేవలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి. దేవా , సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, నాగు బండి, వెంకటేశ్వర్లు, పోరండ్ల శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఏఏ న్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం మంజూరు చేయాలి



**-మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి**
**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని 12 గ్రామపంచాయతీలలోని అనేక కుటుంబాలకు సొంత ఇంటి స్థలం లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి తహసిల్దార్ రాఘవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వం పేదల పట్ల చిత్తశుద్ధిని ప్రదర్శించి,తక్షణమే ఇంటి స్థలాలను కేటాయించి, సొంత ఇంటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.దీనిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే,పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ శంకర్ బాబు,ఊకె కిషోర్ బాబు, ఊకె భద్రం, పూసంప్రసాద్ పూసం నాగేష్, పూసంరఘుపతి, గొగ్గెలరామ కృష్ణ, గొగ్గెల రాంబాబు, మొగిలిపెల్లి సైదులు, వాసం రమేష్, బొమ్మల కనకరాజు, జార భాస్కర్ యువత పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ లారీ సీజ్

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
అక్రమ ఇసుక టిప్పర్ ను అశ్వారావుపేట పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు.వివరాల్లోకి వెళ్తే ఆంధ్ర నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ లారీని అశ్వరావుపేట ఎస్ఐ టి. యయాతి రాజు మరియు సిబ్బంది వాహన తనకి చేస్తుండగా, ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఉట్లపల్లి సెంటర్ వద్ద



పట్టుకొని, కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. ఇసుకను కొవ్వూరు నుండి దమ్మపేటకు తరలిస్తున్నట్టుగా పోలీస్ విచారణలో తెలిసింది .

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

-టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
ప్రముఖ కవి, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డా. అందే శ్రీ మరణం దిగ్భ్రాంతి కి గురి చేసిందని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ తెలిపారు. ఈ మేరకై సోమవారం మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ పాట మలిదశ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో యావత్తు తెలంగాణ ఊపేసిందన్నారు. అప్పట్లో అందే శ్రీ రచించిన గీతాన్ని తెలంగాణ ప్రజల గుండె చప్పుడై మార్మోగినది కొనియాడారు. అదే పాట ఎక్కడ చూసినా సభలులోను, సమావేశాలు, ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, ఎక్కడ చూసినా అదే పాట అందరూ యావత్తు తెలంగాణ ప్రజలు జయజయహే తెలంగాణ అంటూ ముక్కోటి గొంతుకలై నినాదించారు. తెలంగాణ సాధన అనంతరం ఈ పాటను రాష్ట్ర గీతం చేయాలని వినతులు వచ్చిన అది సాధ్యపడలేదు. 2024లో జయ జయహే తెలంగాణను ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించింది అని గద్దల రమేష్ అన్నారు. అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.

## ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీకి జోహార్లు...

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణా రాష్ట్ర గీత రచయిత, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణా పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీకి జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబానికి, తోటి ప్రజా వాగ్గేయకారులకు సంతాపం తెలియచేశారు. అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ఆసువు ప్రజా గేయ రచయిత. ప్రజా పాటకు ఒక ప్రతినిధి. దిక్కార కవి అని అన్నారు. పాటను ప్రభువుల మెప్పుకు అప్పగించనీ కవి. పేదరికం భరించిన ప్రజా పాటకు చిరునామాగా నిలిచిన కవి.. అరుదైన పాటగాడు. మాయమై పోతున్న మనిషిని పట్టుక రావాలని తపించిన వాడు. కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా అని తాత్వికతను చాటిన వాడు, తెలంగాణా మట్టి పరిమాలాలను, పోరాట గాథలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి అని కొనియాడారు. శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజల గీతాకారుడు అందెశ్రీకి జోహార్లు తెలిపారు.

## సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాతృ సమ్మేళనం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని బొల్లోరి గూడెం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మాతృ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర "సేవికా సమితి కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ జ్యోతిర్మయి వక్తగా నోట సమాజంలో కుటుంబాల యొక్క ప్రాముఖ్యత, ఉమ్మడి కుటుంబాలను నిర్వహించడంలో మహిళ యొక్క పాత్రను గురించి తెలియజేశారు. పాఠశాల ప్రధానాచార్యులు సుజాత భారతదేశ ఆచార సంప్రదాయం గురించి, కుటుంబ నిర్వహణలో స్త్రీ యొక్క పాత్రను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆకుల ఆనంద్-భవానీ, పాఠశాల ఉపాధ్యక్షులు పైడిపల్లి దుర్గామహేశ్, 106 మంది మాతలు పూర్వ విద్యార్థులు, పూర్వో పోషకులు, పూర్వాచార్యులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివి..

-రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి.

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివని రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నయీమ్ ఖురేషి మాట్లాడుతూ ఆయన విద్యావ్యవస్థకు చేసిన కృషిని గుర్తు చేసుకోవడానికి 2008 లో కేంద్ర విద్యా శాఖ ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు.స్వాతంత్ర భారతదేశం యొక్క తొలి విద్యాశాఖ మంత్రి అయినా అబుల్ కలాం ఆజాద్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో ముఖ్య పాత్ర పోషించారని, రచయితగ అనేక పుస్తకాలు రాశారని విద్యాశాఖ విధానాన్ని మంచి రూపకల్పన కల్పించారని స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర వహించారని ఆ మహానీయుడు 1888 వ సంవత్సరం నవంబర్ 11వ తేదీన సౌదీ అరేబియా లోని మక్కా ప్రాంతంలో జన్మించి భారత దేశానికి



అనేక సేవలు అందించారని కొనియాడారు. ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యా దినోత్సవం ప్రతి ఒక్కరు జరుపుకోవాలని కోరారు.

## ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలి

- జీవో నెంబర్.3 ను తక్షణమే పునరుద్ధరించాలి
- జి.ఓ నెంబర్.3 పై కేంద్ర, తెలంగాణ,ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమవైఖరిని స్పష్టం చేయాలి
- న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ డిమాండ్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**
షెడ్యూల్ ప్రాంతం, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని, జీవో నెంబర్.3 ను తక్షణమే పునరుద్ధరించాలని న్యాయవాది – లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్ డిమాండ్ చేసారు.సోమవారం స్థానిక బస్టాండ్ ఏరియాలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో రమేష్ మాట్లా డు తూ 5వ షెడ్యూల్ ప్రాంతం, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని జీవో నెంబర్.3 ను పునరుద్ధరించాలి. ఐదవ షెడ్యూల్ ప్రాంతం పరిరక్షణ సర్వ అధికారాలు గవర్నర్,రాష్ట్రపతికి ఉన్నాయని ఏజెన్సీ ప్రాంత గిరిజనుల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా సుప్రీంకోర్టు జీవో నెంబర్ 3ని రద్దు చేయడం వల్ల ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగ స్థానిక గిరిజన యువత వేల ఉద్యోగాలు కోల్పోవడం జరిగిందని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల ప్రభావం పెరిగి గిరిజన తెగలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకొని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ నీ సమావేశపరిచి జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు చొరవ తీసుకొని గవర్నర్ ఈ జీవో కోసం ఆర్డినెన్స్ జారీ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని అందుకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఐదవ షెడ్యూల్లో గిరిజనులకు ఉన్న ప్రత్యేక హక్కులను పరిరక్షించి ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో గిరిజనులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు గూగులోతు మోహన్ నాయక్,భూక్య హరిలాల్, గూగులోత్ నాగ, బోడ నగేష్, హథీరాం పాల్గొన్నారు



## అందెశ్రీకి తెలంగాణ ప్రజానాట్య మండలి ఘన నివాళులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రముఖ జానపద వాగ్గేయ కారుడు, తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత ఉద్యమ కారుడు డా. అందెశ్రీ మృతికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనం గా నివాళులర్పించారు. స్థానిక సి ఆర్ భవన్ లో రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు ఆధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. సిపిఐ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు శనిగారపు శ్రీనివాసరావు, సి.పి.ఐ. మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, నార్చమండలి మండల కార్యదర్శి నిమ్మల రాంబాబులు అందెశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను భరించి మంచి రచయితగా, వక్తగా, పాటలు పాడుతూ పల్లె జనాన్ని ఆహ్లాదపరుస్తూ, తెలంగాణ యాసకు ఒక ఔన్నత్యాన్ని తెచ్చిన గొప్పవాడు అందెశ్రీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన గళంతో రచనలతో ప్రజల్ని ఉర్రూతలూగించిన మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ, కె.రామారావు, ఎస్.వెంకన్న, ఏ వెంకటేశ్వర్లు, రామాచారి, పాష, ఈ వెంకట్రావు, వెంకటేశ్వర్లు, వి పద్మజ, వి రవి, సత్యనారాయణ, నరహరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**
మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళులర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ అందెశ్రీ "తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసన వీరభద్రం

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో గిద్ద సూర్యనారాయణ అనసూర్య దంపతుల ద్వితీయ పుత్రిక సాహితీ వెడ్స్ శ్రావణ్ ప్రియతమ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం దంపతుల పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయపాటి నాగేశ్వరరావు , అరే రాజు, హమీద్ , సాలె రాజేందర్, జాన్ అబ్రహం, శ్రీని వాస్, ఏనుగు వెంకటేశ్వర్లు , చిలక రాజయ్య , మల్లయ్య,ముజాహిద్ , ఐ. సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు .

## సీఎంపిఎఫ్ పెన్షనర్ల కు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ

**-జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. ఈ క్రమంలో సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.దీనిలో భాగంగా ఈనెల 14తేదీన ఉదయం 10.00 గం లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

## నేలకూలిన తెలంగాణ సాహితీ శిఖరం..బండారి

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**



ప్రముఖ కవి జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందె శ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటు అని బండారి అన్నారు. అందరు అందె శ్రీ మరణంతో శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అందె శ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బండారి ప్రార్థించారు.

# అంతర్జాతీయ బాలోత్సవంలో రెజీనా విద్యార్థుల ప్రతిభ

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** మన జాతి, భాష సంస్కృతి గొప్ప తనాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో, వాడిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ. నంబూరు. గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు తమ ప్రాంగణంలో 3 రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ పండుగ వివిఐయు బాలోత్సవ్–2025 ఈ నెల 9 న తెలుగు బాలల న జరిగిన వేడుకల్లో రెజీనా కార్మెలీ కాన్వెంట్ విద్యార్థులు



జానపద నృత్యాల పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి విజయ దుందుభిని మోగించారు. సోమవారం జరిగిన బాలోత్సవ్ విజేతల అభినందన కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కొత్తగూడెం ప్రముఖ వైద్యుడు వాసిరెడ్డి రమేష్ విద్యార్థులను అభినందిస్తూ, బహుమతులు, ప్రసంసా పత్రాలను అందించిన తరువాత ఆయన ప్రసంగించారు. విద్యాలయాల్లో తరగతి గది ఓ సవాల్ గా ఉండాలని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. చేతిలో ఇంటర్నెట్ వచ్చాక ఆ వ్యామోహంలో పడి, సోదర భావంతో వ్యవహరించే తీరు మర్చిపోతున్నారన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, చదువులు చెప్పిన గురువులకు, పాఠశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ మండే

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** కొత్తగూడెం సహకార సంఘం వారి ఆధ్వర్యంలో లక్ష్మీ దేవి పల్లి లో గల ఏఎంసీ మార్కెట్ యార్డ్ లో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర కింటాకు రూ 2400 చొప్పున ఇస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నను తీసుకొచ్చే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈఓ సాగు ధ్రువీకరణ పత్రం జిరాక్స్, బ్యాంకు పుస్తకం , భూమికి సంబంధించిన వివరాలను జిరాక్స్ లు తీసుకురావాలని తెలియజేశారు, అలాగే కచ్చితంగా నాణ్యత ప్రమాద ప్రమాణాలను పాటించి ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను పొందాలని తెలియజేశారు అలాగే రైతులెవరు దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్నాధ రావు, మార్కెట్ కమిటీ సెక్రటరీ, సంఘ సెక్రటరీ నడికట్టు వెంకట రమణ రెడ్డి మరియు సొసైటీ డైరెక్టర్లు బండి అమృత రావు, తిట్ల విజయ కుమారి, కంటెం సత్యనారాయణ, రైతు నాయకులు, రైతులు, హమాలీలు, సిబ్బంది పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ చేసిన అధికారులు, ఏఐటీయూసీ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి , సూర్య (మేజర్ న్యూస్)** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైటర్ బస్తి హౌస్ కీ పింగ్, సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు సోమవారం సింగరేణి అధికారులు,గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు యూని ఫాం పంపిణీ చేశారు.హౌస్ కీపిం గ్ కాంట్రాక్టర్ కె.కాంత్, సివిక్ కాంట్రాక్టర్ చందు సరఫరా చేసిన యూనిఫామ్స్ ను సింగరేణి కార్పో రేట్ సివిల్ జే టి ఓ సాంబశివరావు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వి . రమణమూర్తి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, సివిల్ సూపర్వైజర్స్ సాయి రెడ్డి,కాజా తదితరుల చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సివిల్ అధికారులు, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ప్రతి కాంట్రాక్ట్



కార్మికుడు ప్రస్తుత నిబంధనల ప్రకారం కచ్చితంగా యూనిఫామ్ ధరించి విధులకు హాజరు కావాలని సూచించారు. రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ లక్ష్మణ్ ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట రైతు సంఘంలో అవినీతి ముదురు మబ్బులు

- 68 నుండి 70 లక్షల వరకు అవకతవకలు జరిగే అవకాశం ఉందని డైరెక్టర్ ఆరోపణ
- మాజీ సీఈఓ సస్పెన్షన్ వెనుక రాజకీయ హస్తం ఉంది
- అధ్యక్షుడు, పాలక మండలి బాధ్యత లేకుండా వ్యవహరించారు
- డైరెక్టర్ బత్తిన పార్థసారథి సంచలన వ్యాఖ్యలు

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్)లో అవినీతి మబ్బులు కమ్ము కుంటున్న నేపథ్యంలో రైతు వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా సూర్య పత్రికలో ప్రచురితమైన అవినీతి కథనంపై సంఘం డైరెక్టర్ బత్తిన పార్థ సారథి స్పందించారు. సంఘంలో జరిగిన అవకతవకలను ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

**-రూ 68–70 లక్షల వరకు అవకతవకలు జరిగి ఉండొచ్చని అభిప్రాయం:**

పార్థసారథి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన అసలు బాగోతం బయటపడుతుందని, ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన రూ 4.55 లక్షల దుర్వినియోగం కంటే రూ 68 నుండి 70 లక్షల వరకు అవకతవకలు జరిగి ఉండొచ్చని తన అనుమానం వ్యక్తం చేశారు.

**-మాజీ సీఈఓ ఒక్కరిని సస్పెండ్ చేయడం అన్యాయం:**

సీఈఓ మానేపల్లి విజయబాబును మాత్రమే సస్పెండ్ చేసి అధ్యక్షుడు, పాలక మండలిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతి లావాదేవీకి అధ్యక్షుడి సంతకం తప్పనిసరి. ఆయన సహకారం లేకుండా ఈ స్కామ్ జరిగే అవకాశం లేదు అని స్పష్టం చేశారు.

**-రాజకీయ హస్తం ఉన్నట్టు ఆరోపణ:**

ఈ వ్యవహారంలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి హస్తం ఉన్నట్టు పార్థసారథి సంచలన వ్యాఖ్య చేశారు. విజయబాబును వెనకుండి నడిపిస్తూ వేళ్లను కాపాడుతున్న వారు రాజకీయంగా ప్రభావం చూపుతున్నారు అని ఆరోపించారు.

**-కొత్త సీఈఓ నియామకం పట్ల అనుమానాలు:**

సస్పెండ్ చేసిన విజయబాబు కింద పనిచేసిన వ్యక్తినే ఇప్పుడు సీఈఓగా నియమించడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. రిజిస్టర్ కూడా సరిగా రాయలేని వ్యక్తికి బాధ్యతలు అప్పగించడం సొసైటీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని విమర్శించారు.

**-ఎరువుల విక్రయాల్లో కూడా అవకతవకలు:**

ఎరువుల రేట్లు నిర్ణయించిన దానికంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరుగుతున్నాయని, కొత్త సీఈఓ ధాన్యం కొనుగోలు సమయానికల్లా లక్షల రూపాయల లాభం కూడగట్టాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**-డైరెక్టర్ల మీటింగులు పెట్టడంలేదని ఆరోపణ:**

డైరెక్టర్లతో క్రమం తప్పకుండా సమావేశాలు జరగకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా అడిగితే కుంటి సాకులు చెబుతున్నారు. ఇలాగే నిర్లక్ష్యం కొనసాగితే సొసైటీ మళ్లీ కుప్పకూలిపోతుంది అని హెచ్చరించారు.

**-రాజకీయ ఒత్తిళ్లపై ఆవేదన:**

అవకతవకలపై మాట్లాడటానికి కొందరు డైరెక్టర్లు రాజకీయ ఒత్తిళ్లకు గురవుతున్నారని తెలిపారు. సంఘానికి మేలు చేయాల్సిన ప్రజాప్రతినిధులు అవినీతికి మద్దతు ఇవ్వడం తగదు అని వ్యాఖ్యానించారు.

**-సీబీఐ విచారణకు సిద్ధం:**

పార్థసారథి మాట్లాడుతూ 24వ తేదీ రిపోర్ట్ లో నిజాలు వక్రీకరించబడితే, నేను సీబీఐ, ఇంటెలిజెన్స్ విభాగాలకు ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాను అని హెచ్చరించారు.

**-సహకార విలువలు కాపాడాలని పిలుపు:**

సొసైటీ పతనం కాకుండా నిలబడాలంటే పారదర్శకత, రాజకీయ రహిత పరిపాలన అవసరం. రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని పార్థసారథి తెలిపారు.

## నేలకూలిన తెలంగాణ సాహితి శిఖరం...బండారి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

ప్రముఖ కవి జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత డాక్టర్ అందశ్రీ మరణం పట్ల తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందే శ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని బండారి అన్నారు. అందరు అందే శ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అందే శ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బండారి ప్రార్థించారు.

## న్యాయం చేయండి

- గత ఐదు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రం ఆయాగా పని
- అకారణంగా నన్ను తొలగించారు
- అంగన్వాడి కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా కూరం పద్మ

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

ములకలపల్లి మండలం మాదారం అంగన్వాడి కేంద్రం ఎదుట కురం పద్మ నిరసన వ్యక్తం చేసారు.ఈ విషయమై కూరం పద్మ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మాదారం అంగన్వాడి కేంద్రంలో ఆయాగా రూ 2 వేలు జీతంతో పనిచేస్తున్నానని, మా నాయనమ్మ కురం ముత్తమ్మ మరణాంతరణం ఆమె స్థానంలో ఈ యొక్క ఆయా ఉద్యోగమును అంగన్వాడి టీచర్ బోడెబట్ల భూషమ్మ నాకుఇవ్వటం జరిగిందని తెలిపింది. మునుముందు నీకు రెగ్యులర్ చేస్తాను అని చెప్పినారు. రూ 6000 వరకు జీతం వస్తుందని చెప్పారని.అలాగే నాతో పదో తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని అనగా నేను ఓపెన్ గాపదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించాను. 2021 సంవత్సరం నుండి నేను పనిచేస్తున్నానని ఇంట్లో పరిస్థితులు రీత్యా నేను కొన్ని రోజులు అంగన్వాడికి రాలేకపోయానని అట్టి విషయాన్ని అంగన్వాడీ టీచర్ బోడెబట్ల భూషమ్మకు తెలియజేశానని నాకు తెలియకుండా కొత్తగా అంగన్వాడి ఆయాగా వేరే వారిని నియమించుకోవడం జరిగిందని కావున కూరం పద్మ



అంగన్వాడి సెంటర్ నందు నాకు న్యాయం చేయండి అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ విషయమై అంగన్వాడి టీచర్ బోడబట్ల భూషమ్మ వివరణ కోరగా నేను ఎవరికీ ప్రభుత్వం చే ఉద్యోగం ఇప్పిస్తాను అని అనలేదు అలాగే నా సొంతంగా నేను రూ 2వేలు ఇవ్వటం జరిగిందని ఎటువంటి సమాచారం లేకుండా గత మూడు నెలలుగా కూరం పద్మ అంగన్వాడికి రావడం లేదని పిల్లలకు ఇబ్బంది అవుతున్న కారణం చేతవేరే వారిని నియమించుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.

# కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేయాలి

- కార్మిక వర్గ లక్ష్యాలకు కనుగుణంగా కార్మికులు ఉద్యమించాలి
- 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే విధానాలను తక్షణమే మానుకోవాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు అమలు చేసేందుకు శ్రమ పాలసీ తీసుకొస్తుందని దాన్ని వెంటనే వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యపు ధోరణిలను ఖండించాలని డిమాండ్ చేశారు. దేశంలో దోపిడి, అసమానతలు పెట్టుబడి వర్గాన్ని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గ లక్ష్యాలకు అనుగుణంగా దోపిడీ లేని సమాజాన్ని స్థాపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తిప్పి కొట్టడంలో సిఐటియు అన్ని రంగాల కార్మికులను ఏకం చేసి నల్ల కార్మిక చట్టాలను ఇప్పి కొట్టడంలో సిఐటియు ముందు ఉందని తెలిపారు. దేశంలో వామపక్ష ప్రభుత్వం కేరళ తప్ప రాష్ట్రాలలో 10 విధానాన్ని అమలు చేయడానికి అనేక పాలకవర్గాలు అమలు చేయడానికి ప్రయత్నించాయని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రభుత్వం లేబర్ కోడ్ లను తిప్పి కొట్టడంలో ముందుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ లేబర్ పాలసీని కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. శ్రమశక్తి నీతి లేబర్ పాలసీని మనస్ఫూర్తి పద్ధతిలో అమలు చేయాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగా న్ని అక్కన పెట్టడమేనని అన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమ పోరాటాలు బలోపేతం చెయ్యాలని అన్నారు. కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా సిఐటియు మాత్రమేనని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులందరికీ కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దుబ్బాక ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, సిఐటి దమ్మపేట మండల కన్వీనర్ మురాహరి రఘు, బుగ్గ వెంకట నరసమ్మ, ఓరుగంటి శ్రీను, కేసరి జయ, చిక్కుల శ్రీను, వర్కా రుక్మాదారావు, నల్లి సుజాత,ఎస్కే మస్తాన్, ఉమా, ఇందిరా, వగ్గల ధారయ, కాంతి, తిరుపతమ్మ, సూరం పుల్లారావు, హలవత్ శివ, సైదమ్మ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

